# Andhra Jyothi

## గ్రూప్-2 దరఖాస్తుల గడువు పెంపు

హైదరాబాద్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-2 దరఖాస్తు గడువును ఈ నెల 26 వరకు పొడిగించినట్లు టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం శుక్రవారంతో గడువు ముగిసింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశంలేకుండా పోయిందని, దరఖాస్తు గడువు పొడగించాలని కొంత మంది అభ్యర్థులు టీఎస్‌పీస్సీకి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థన ప్రకారం గడువు పొడిగించినట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ పార్వతీ సుబ్రమణ్యX ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆX లైX లో దరఖాస్తులు పూర్తి చేసి ఫీజు చెల్లించని అభ్యర్థులు ఈనెల 26లోగా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.